జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం

ఆదివారం | 15 | మార్చి | 2026 ◆ పేజీలు : 4



## పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్




**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** శనివారం పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్ ప్రసాదరావు పరిశీలించారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని 98 పరీక్ష కేంద్రాలలో కొనసాగుతున్న పరీక్షలను పురస్కరించుకొని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు బందోబస్తు పరిశీలించేందుకు

మిగతా 2 లో...



# గ్యాస్ సిలిండర్ల ... బ్లాక్ దందా ...?

### నిలువు దోపిడీకి గురవుతున్న సామాన్యులు!

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి**
ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గ్యాస్ సిలిండర్ల పంపిణీలో అక్రమాలు శ్రుతిమించుతున్నాయి. గ్యాస్ ఏజెన్సీల నిర్లక్ష్యం, మధ్యవర్తుల ప్రమేయంతో సామాన్య వినియోగదారుడు నిలువునా దోపిడీకి గురవుతున్నాడు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్యాస్ సిలిండర్ ధర నిర్ణీత ధరలో ఉండాలి. కానీ, జిల్లాలోని అనేక ఏజెన్సీలు కావాలనే కృత్రిమ కొరతను సృష్టిస్తున్నాయి. దీనివల్ల వినియోగదారులు అత్యవసర పరిస్థితుల్లో ఏజెన్సీలకు వెళితే,అక్కడ సిలిండర్లు అందుబాటులో లేవని చెప్పి, అదే సిలిండర్‌ను బయట బ్లాక్ మార్కెట్‌లో రూ. 1,500 నుండి రూ. 1,800 వరకు అమ్ముతూ దందా సాగిస్తున్నారు.

**దందా ఎలా జరుగుతోంది?**
గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లోని కొన్ని ఏజెన్సీలకు చెందిన డెలివరీ బాయ్స్, ఏజెంట్లతో కుమ్మక్కై నిల్వలను దాచిపెడుతున్నారు. వినియోగ దారులు ఆన్‌లైన్‌లో బుక్ చేసినా

మిగతా 2 లో...



## ప్రశాంతంగా జరుగుతున్న పదవ తరగతి పరీక్షలు

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలి
- మొదటి రోజు పరీక్షకు 99.88 శాతం విద్యార్థులు హాజరు
- రాజేంద్రనగర్ ప్రభుత్వ పాఠశాల, మౌంట్ ఫోర్ట్ స్కూల్ లలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** జిల్లాలో పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.శనివారం జిల్లా కలెక్టర్,రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రకాష్‌నగర్ రోడ్ లోని మౌంట్ ఫోర్ట్ స్కూల్ లలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి, పరీక్ష జరుగుతున్న తీరు, పరీక్షా కేంద్రాలలో నిర్వహణ విధానం, ప్రశ్నపత్రాల భద్రత, హాల్ టికెట్ల పరిశీలన

మిగతా 2 లో...

## గ్రామపంచాయతీ కార్యాలయంలో వార్డు సభ్యుడిపై సర్పంచ్, ఆమె భర్త దాడి

- సంతకం ఫోర్జరీ చేశారని పోలీసులకు ఫిర్యాదు



**తిరుమలాయపాలెం మార్చి 14 (ప్రజాజ్యోతి)** తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఇస్లావత్ తండా గ్రామం లో గ్రామ అభివృద్ధి చేసిన పనులకు వివరాలు అడిగినందుకు సర్పంచి ఆమె భర్త దాడి తన సంతకం ఫోర్జరీ చేసిన ఘటనపై వార్డు సభ్యుడు ఇస్లావత్ రాజు పోలీసులను ఆశ్రయించారు. గ్రామపంచాయతీ సెక్రటరీ మార్చి 13, 2026 ఉదయం 10 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు తెలియజేస్తూ వార్డు సభ్యుల సంతకాలు పొందేందుకు రిజిస్టర్‌ను గుమస్తా

మిగతా 2 లో...

## హోటళ్ళు & రెస్టారెంట్లపై డి సి ఎస్ ఓ ఆకస్మిక తనిఖీలు

- డొమెస్టిక్ సిలిండర్లు సీజ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లా సివిల్ సప్లయిస్ అధికారి శనివారం ఖమ్మం టౌన్‌లో హోటళ్ళు మరియు రెస్టారెంట్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో పలు హోటళ్ళు మరియు రెస్టారెంట్లు గృహ అవసరాల కొరకు మాత్రమే ఉపయోగించవలసిన డొమెస్టిక్ ఎల్పిజి సిలిండర్లను వాణిజ్య (కమర్షియల్ ) అవసరాలకు వినియోగిస్తున్నట్లు గుర్తించారు. తనిఖీల్లో మొత్తం 20 డొమెస్టిక్ ఎల్పిజి సిలిండర్లు స్వాధీనం చేసుకున్నారు. ఇది చట్టవిరుద్ధమని డి సి ఎస్ ఓ స్పష్టం చేశారు.తీసుకున్న చర్యలు, అక్రమంగా వాడుతున్న మొత్తం 20 డొమెస్టిక్ ఎల్పిజి సిలిండర్లను

మిగతా 2 లో...

# బచ్చోడు గ్రామంలో సీతారాముల ఆలయం

- రామలింగేశ్వర స్వామి ఆలయం, కనకదుర్గ ఆలయం
- 25 మార్చి 2026న ఘనంగా ప్రారంభోత్సవం



**తిరుమలాయపాలెం 14 మార్చి (ప్రజా జ్యోతి)**

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో ఉన్న బచ్చోడు గ్రామంలో సీతారాముల ఆలయం – రామలింగేశ్వర స్వామి ఆలయం, కనకదుర్గ ఆలయం, పనులు విజయవంతంగా పూర్తయ్యాయి. గ్రామ ప్రజల సహకారం, భక్తుల ఆర్థిక సహాయంతో ఆలయాన్ని అందంగా అభివృద్ధి చేసి పునర్నిర్మించారు. ఈ ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని 2026 మార్చి 25వ తేదీన ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామ ప్రజల అభిప్రాయం మరియు సహకారంతో, గ్రామ సర్పంచ్ నందిపాటి మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణ పనులు పూర్తి చేయడం జరిగింది. ఆలయానికి కొత్త రూపాన్ని అందిస్తూ భక్తులు సౌకర్యంగా పూజలు చేసుకునే విధంగా పలు అభివృద్ధి పనులు చేపట్టారు. గుడి ప్రాంగణాన్ని శుభ్రపరచడం, నిర్మాణాన్ని బలోపేతం చేయడం, అలంకరణలు చేయడం వంటి పనులను సమర్థవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ సీతారాముల ఆలయం – రామలింగేశ్వర స్వామి ఆలయం, కనకదుర్గ ఆలయం, గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీక అని తెలిపారు. ఈ ఆలయం గ్రామ ప్రజల ఐక్యతకు కూడా ఒక చిహ్నంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఆలయ పునర్నిర్మాణం పూర్తవడంతో గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది. మార్చి 25న జరిగే ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి సమీప గ్రామాల ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని గ్రామ పెద్దలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ సర్పంచ్ నందిపాటి మల్లికార్జున్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల సహకారం వల్లే ఈ ఆలయ పనులు విజయవంతంగా పూర్తయ్యాయని చెప్పారు. ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి గ్రామ ప్రజలందరూ హాజరై భక్తితో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. బచ్చోడు గ్రామ ప్రజలందరికీ ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానం అందజేస్తూ, ఆలయ ప్రారంభోత్సవ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకుందామని గ్రామ పెద్దలు పిలుపునిచ్చారు.

## మధిరలో గ్లాకోమా అవగాహన ర్యాలీ



**మధిర ప్రజా జ్యోతి మార్చి 14:** ప్రపంచ గ్లాకోమా వారోత్సవాల సందర్భంగా (మార్చి 8–14) గ్లాకోమా వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మధిర పట్టణంలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అంబేద్కర్ సెంటర్ నుండి రైల్వే స్టేషన్ రోడ్ ఫ్లైఓవర్ వరకు జరిగింది. ఈ కార్యక్రమానికి ఏరియా హాస్పిటల్ మధిర సూపరింటెండెంట్ డా. అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ మధిర ఆప్తాల్మాలజిస్టు డా. రాజశేఖర్, పిహెచ్‌సి దెందుకూరు వైద్యులు డా. పృథ్వి, సిహెచ్‌ఓ వెంకటేశ్వర్లు, హెచ్ఈఓ గోవింద్, సూపర్వైజర్లు సుబ్బలక్ష్మి , లంక కొండయ్య పాల్గొన్నారు. రిటైర్డ్ ఆయుష్ వైద్యులు డా. అనంతయ్య, ఆశా వర్కర్లు మరియు అంగన్‌వాడీ సిబ్బంది కూడా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ గ్లాకోమా కంటి చూపును నెమ్మదిగా దెబ్బతీసే ప్రమాదకర వ్యాధి అని తెలిపారు. ముఖ్యంగా 40 సంవత్సరాల పైబడిన వారు కంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా ముందుగానే గుర్తించి చికిత్స పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మరియు ఏరియా హాస్పిటల్ మధిర సంయుక్తంగా నిర్వహించారు.

## ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం



**నేలకొండపల్లి, మార్చి 14 ప్రజా జ్యోతి:** పది పరీక్షలు శనివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని సింగారెడ్డిపాలెం గురుకుల పాఠశాల, చెరువుమాధారం ఉన్నత పాఠశాల, నేలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 425 మందికి 424 మంది హజరయ్యారు. పరీక్ష కేంద్రాలను మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు పర్యవేక్షించారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి ప్రశ్నాపత్రాలను డిపార్ట్మెంట్ ఆఫీసర్లు తీసుకెళ్లారు. అర గంట ముందే విద్యార్థులు పరీక్ష కేంద్రాలలోకి వెళ్లారు.

## మా చేలోని సుబాబుల్ పంటను మేమే కొట్టుకుంటాం

- సీతారామ ప్రాజెక్టు కాలువల భూ నిర్వాసితుల రైతుల ఆవేదన
- సీతారామ కాలువల నిర్వహణ అధికారులు సహకరించాలని రైతుల వేడుకోలు

**కారేపల్లి, మార్చి 14, ప్రజా జ్యోతి:** సీతారామ ప్రాజెక్టు నీటి కాలువ 13వ ఫేస్‌లో భూములు కోల్పోయిన రైతుల భూములలోని సుబాబుల్ పంటను తామే కొట్టుకొని అమ్ముకుంటామని తమపై ఎన్ని కేసులు పెట్టినా వెనకాడబోమని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం సింగరేణి మండల పరిధిలోని రేలకాయలపల్లి రెవిన్యూలో ఉన్న చీమలపాడు గ్రామ భూనిర్వాసిత రైతులు తమ సుబాబుల్ పంట చెట్లను సంబంధిత రైతులు నరికారు. ఈ విషయం తెలుసుకొన్నసీతారామ ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులు అక్కడికి చేరుకుని రైతులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో రైతులు మాట్లాడుతూ తాత ముత్తాతల కాలం నుండి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న భూములను ప్రాజెక్టు కాల్వ కోసం కోల్పోవడం ఎంతో బాధగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కాలువ నిమిత్తం మా భూములను ప్రభుత్వానికి ఇచ్చాము ప్రభుత్వం అందుకు మాకు నష్టపరిహారం చెల్లించింది కానీ అందులో లక్షల రూపాయలు పెట్టుబడి బట్టి దీర్ఘ కాలపు పంట వేసాము ఆ పంటను మాత్రం మేమే తీసుకుంటామని రైతులు తేల్చి చెప్పారు. అయినప్పటికీ చివరిసారిగా అందులో ఉన్న పంటను దిగుబడి చేసుకుంటుంటే మాటిమాటికి అధికారులు అడ్డుకుంటున్నారని వాపోయారు. ఎక్కడ కూడా ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన రైతులే చివరిసారిగా తమ పంటలను దిగుబడి చేసుకున్నారని తెలిపారు. మా రేలకాయలపల్లి రెవిన్యూ పరిధిలోనే అధికారులు అవలంబిస్తున్న తీరు బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. ఈ విషయంపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ వద్ద తమ గోడు చెప్పుకొని జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేయించామన్నారు. అయినా సీతారామ ప్రాజెక్టు అధికారులు ఆరుగాలం కష్టపడి పంట పండించే రైతులపై కక్ష కట్టి ఇబ్బందులు గురి చేస్తున్నారని వాపోయారు. ఇప్పటికైనా రైతుల జోలికి అధికారులు రావద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాలోత్ బావుసింగ్, బచ్చలి వెంకటేశ్వర్లు, మాలోత్ స్వామి, పాటి రమేష్, పాటి రంగయ్య, పాటి వెంకటేశ్వర్లు, పాటి రాంబాబు, గుజ్జర్లపూడి సైదులు, మాచర్ల రమేష్, పాటి రంగయ్య, ఎర్రిపోతు భద్రయ్య, షేర్ మల్లయ్య, పాటి రామయ్య, గుజ్జర్లపూడి రంగయ్య, నాగభూషణం, గుర్రం జగ్గయ్య, హుస్సేన్, షేర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నూతన చైర్మన్‌గా డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం నగరంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం, భక్తుల కొంగుబంగారం స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నూతన చైర్మన్‌గా కూరపాటి చిల్డ్రన్, మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ వైద్యులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ శనివారం ఘనంగా బాధ్యతలు స్వీకరించారు. వేదపండితుల మంత్రోచ్ఛారణలు, భక్తుల కోలాహలం మధ్య ఆయన ఈ అత్యున్నత బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమం, ఆయన ప్రసంగం నుండి ముఖ్యాంశాలు ఇక్కడ ఉన్నాయి: వేద పండితుల ఆశీస్సులు: ఆలయ సంప్రదాయాల ప్రకారం, వేద మంత్రాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, ప్రదీప్ కుమార్ చైర్మన్ పీఠాన్ని అధిరోహించారు. భక్తిపూర్వక కృతజ్ఞతలు: బాధ్యతలు చేపట్టిన వెంటనే ఆయన మాట్లాడుతూ, తనకు ఈ గొప్ప అవకాశం కల్పించిన దైవానికి, తనపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన వారికి, అలాగే మద్దతు తెలుపుతున్న ప్రజలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. సేవాభావమే లక్ష్యం: ఒక వైద్యుడిగా సమాజానికి సేవ చేస్తున్న తనకు, ఇప్పుడు భగవంతుని సేవ చేసే అదృష్టం లభించిందని, దీనిని ఒక పవిత్రమైన బాధ్యతగా భావిస్తున్నానని ఆయన స్పష్టం చేశారు. నిబద్ధతతో కూడిన పాలన: "నేను ఎవరినీ, ఎప్పుడూ, ఎక్కడా నొప్పించకుండా, అందరినీ కలుపుకుపోతూ, తనకు అప్పగించిన ఈ బాధ్యతలను ఎంతో పారదర్శకంగా, సక్రమంగా నిర్వహిస్తానని స్వామి వారి సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను" అని ఆయన అన్నారు. అభివృద్ధి ప్రణాళికలు: రాబోయే రోజుల్లో దేవస్థానాన్ని మరింత అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తానని, భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో, ఆలయ పరిసరాల పరిశుభ్రతలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని హామీ ఇచ్చారు. పారదర్శకతకు ప్రాధాన్యత: దేవాలయానికి వచ్చే భక్తుల సంక్షేమం, ఆలయ కార్యకలాపాల్లో పారదర్శకత తన మొదటి ప్రాధాన్యత అని, అందరి సహకారంతో స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామి సన్నిధిని మరింత ప్రశాంతమైన పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దుతానని వెల్లడించారు. అభినందనల వెల్లువ: నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ప్రదీప్ కుమార్‌కు ఆలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, సన్నిహితులు, స్థానిక ప్రజలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి పుష్పగుచ్ఛాలు అందజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. చివరగా, అందరి సహకారంతో దైవ కార్యాన్ని దిగ్విజయంగా పూర్తి చేస్తానని, భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని డాక్టర్ ప్రదీప్ కుమార్ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అర్చకులు, కమిటీ సభ్యులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం

**సత్తుపల్లి మార్చి14(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి మండలంలో శనివారం రోజు ప్రశాంతంగా పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమ య్యాయి. ఉదయం 8:30 గంటల నుండి విద్యార్థిని విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు వచ్చి ఎంతో ఉత్సాహంగా పరీక్షా రాసినారు. విద్యార్థిని విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాయడానికి విద్యాశాఖ అధికారులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. తొలిరోజు ఎటువంటి మాస్ కాపీయింగ్ కు తావు లేకుండా, అత్యంత పారదర్శకంగా పదో తరగతి పరీక్షలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది పదవ తరగతి విద్యార్థులకు ఎటువంటి మానసిక ఒత్తిడి లేకుండా ఉండాలని ఒక పరీక్షకు మరో పరీక్షకు మధ్యలో రెండు రోజులు సమయం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్న దృష్ట్యా, విద్యార్థులకు మానసిక ఒత్తిడి తగ్గి పదవ తరగతి పరీక్షలకు సమయాత్తమై ఆసక్తిగా చక్కగా రాయడానికి సమయం కూడా ఉంటుందని పలువురు విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పరీక్షా కేంద్రాల వద్ద అభిప్రాయపడ్డారు. కొన్ని సబ్జెక్టు లకు ప్రభుత్వ సెలవులు కూడా తోడవ్వడంతో మూడు, నాలుగు రోజుల గ్యాప్ రావడంతో పదవ తరగతి పరీక్షలు విద్యార్థులకు మానసిక ఒత్తిడి తగ్గి, పరీక్షలు నిర్వహిస్తున్న అధికారులకు ఒత్తిడి పెరిగింది అనే అభిప్రాయం కొందరు ఇన్విజిలేటర్ లు వ్యక్తం చేస్తున్నారు. ఈ పరీక్షలు ఏప్రిల్ నెలలో 16వ తేదీన ముగియనున్నాయి. అన్ని పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు బందోబస్తును ఏర్పాటు చేశారు. మొత్తం పది పరీక్షలు రాసే విద్యార్థులు 1230 మంది కాగా గంగారం సెంటర్లో ఒకరు మాత్రమే గైర్హాజరయ్యారు. జ్యోతి నిలయం సెంటర్లో ఒక్కరికి మినహాయింపు ఇచ్చారు. ప్రశాంతంగా 10 పరీక్షలు నిర్వహించారు.



## ప్రాణాలు కాపాడిన 108 సిబ్బంది

- **అభినందించిన గ్రామ ప్రజలు**



**వేంసూరుమార్చి 14 ప్రజాజ్యోతి** వేంసూరు గ్రామంలో మరకంటి నాగరాజు 40 సంవత్సరాలు. కుటుంబ కలహాల వల్ల పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. సమాచారం అందుకున్న వేంసూర్ 108 సిబ్బంది EMT ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ కాకర్ల. మాధవరావు, పైలెట్ కోంఁడ్రు. రవి ఆగ మేఘాల మీద సంఘటనా స్థలానికి చేరుకున్నారు. నాగరాజుని అతని గృహంలో పరిశీలించిన 108 సిబ్బంది అక్కడికక్కడే వైద్యం ప్రారంభించి, హైదరాబాద్ 108 కాల్ సెంటర్ లో డాక్టర్ వినయ్ సార్ గారి సూచనల మేరకు అంబులెన్స్ లో మెరుగైన వైద్యం అందిస్తూ సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సకాలంలో స్పందించిన వేంసూరు 108 సిబ్బందిని వేంసూర్ కాలనీవాసులు, నాగరాజు కుటుంబ సభ్యులు,ఖమ్మం జిల్లా 108 మేనేజర్ అవులూరి. దుర్గాప్రసాద్ గారు, మూడు జిల్లాలను కంటికి రెప్పలా కాపాడుతున్న ప్రోగ్రామ్ మేనేజర్ షేక్.నజీరుద్దీన్ గారు అభినందించారు.

## రంజాన్ ఎన్నో మంచి గుణాలను నేర్పుతుంది

- **విశ్వశాంతిలో ముందస్తు రంజాన్ వేడుకలు.**



**సత్తుపల్లి మార్చి14(ప్రజా జ్యోతి)**ముస్లింలకు ఎంతో పవిత్రమైన రంజాన్ మాసం క్రమశిక్షణ , దయ, సహనం , సేవాభావం, స్వీయనీ యంత్రణ వంటి ఎన్నో మంచి గుణాలను పెంపొందిస్తుందని,విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు అన్నారు.విశ్వశాంతి లో శనివారం రంజాన్ విశిష్టను తెలిపేలా ముందస్తు రంజాన్ (ఈద్ ఉల్ ఫితర్) వేడుకలు నిర్వహించారు. పేదవారికి దానం అలవరించేందుకు జకాత్ కార్యక్రమం చేశారు.ఐక్యతను పెంచేందుకు ఇఫ్తార్ విందు నిర్వహించారు. సర్వమత శ్రేయస్సుకోసం నమాజ్ నిర్వహించారు.రంజాన్ ప్రాధాన్యతను తెలిపే నృత్యాలు చేశారు. ఆనందం,ఆహ్లాదం పంచేందుకు మెహంది నిర్వహించారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలిపారు.అన్ని మతాలను గౌరవించాలి ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు మాట్లాడుతూఅన్ని మతాలను గౌరవిస్తూ, మతసామరస్యం పాటించాలని సూచించారు. రంజాన్ మనకు సోదరభావం, సమానత్వం, ప్రేమ, దయ, శాంతి వంటి విలువలు పెంపొంది స్తుందన్నారు. ఉపవాసం ద్వారా స్వీయ నియంత్రణ, సహనం అలవడుతుంది అన్నారు.దేవునికి దగ్గర కావటానికి, ఆధ్యాత్మిక అభివృద్ధికి ప్రార్థనలు దోహద పడతాయన్నారు. విద్యార్దులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎర్రుపాలెం ఎస్వీ అకాడమీ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్

**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** స్థానిక ఎస్ వి అకాడమీ వారి ఆధ్వర్యంలో ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ పూర్తిచేసుకుని ప్రైమరీ విద్యలో కి ప్రమోట్ అయిన విద్యార్థులకు ఘనంగా గ్రాడ్యుయేషన్ పాఠశాల ప్రిన్సిపల్ సతీష్ కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎస్ వి అకాడమీ చైర్మన్ మిరియాల శ్యాంప్రసాద్ మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ విద్యను పూర్తి చేసుకుని ప్రైమరీ విద్యలోకి ప్రమోట్ అయిన విద్యార్థులను అభినందిస్తూ వచ్చే విద్యా సంవత్సరం నుండి డిజిటల్ క్లాసులతోపాటుగా కంప్యూటర్ ఎడ్యుకేషన్ భారతీయ సాంప్రదాయ నృత్యాలు భరతనాట్యము కరాటే వంటి కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేసి కార్పొరేట్ స్థాయిలో విద్యను ఈ మారుమూల గ్రామీణ ప్రాంతంలో అందుబాటులోకి తీసుకొస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రాడ్యుయేషన్ విద్యార్థులతో పాటుగా వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు విద్యార్థులు వివిధ రకాల డాన్సులతో కార్యక్రమాన్ని అలరించారు వీరితో పాటుగా ఎస్వీ అకాడమీ గౌరవ సలహాదారు ఎస్ గిరిధర్ పాల్గొన్నారు



# ఈనెల 16వ తేదీన ఢిల్లీలో యువజన కాంగ్రెస్ తలపెట్టిన పార్లమెంటు ముట్టడికి తరలిరండి

- **యువజన కాంగ్రెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ పిలుపు**
- **ముఖ్య అతిథిగా హాజరై ఛలో డిల్లీ పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** అఖిలభారత యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీన ఢిల్లీలో తలపెట్టిన పార్లమెంట్ ముట్టడి కార్యక్రమానికి జిల్లాలోని యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా యువజన కాంగ్రెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ యువజన కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈరోజు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమానికి సంబంధించిన సన్నాహక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలోని రైతుల పొట్ట కొట్టే విధంగా కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం అమెరికాతో చీకటి ఒప్పందం చేసుకొని అమెరికా నుండి దిగుమతి చేసుకునే వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాల ఎత్తివేసి భారతదేశంలో ఉన్న రైతులను రోడ్డున పడేవేసిందని ఈ ఒప్పందాన్ని రద్దు చేసుకోవాల్సిందిగా భారతదేశంలోని ప్రతిపక్షాలన్నీ ఏకతాటి పైకి వచ్చి ప్రభుత్వాన్ని ఎన్నిసార్లు నిలదీసిన మోడీ ప్రభుత్వంలో చలనం లేదని, ఈ విషయంపై నిత్యం పోరాటాలు చేస్తున్న యువజన కాంగ్రెస్ కార్యకర్తలను అభినందించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సాయికుమార్ మాట్లాడుతూ కార్యకర్తలపై మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా కేసులు బనయించడమే పనిగా పెట్టుకొని ఉద్యమాలను అణిచివేయాలని చూస్తుందని అయినప్పటికీ దేశ ప్రజల హక్కులను కాపాడుకోవడంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా కేసులకు భయపడే ప్రసక్తే లేదని, ఈరోజు భారతదేశంలో ఉన్న రైతుల పక్షాన పోరాడుతూ అఖిల భారతీయ యువజన కాంగ్రెస్ భారత్ మరియు అమెరికా యొక్క చీకటి ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 16వ తేదీన దేశవ్యాప్తంగా ఉన్న యువజన కాంగ్రెస్ శ్రేణులను కలుపుకొని పార్లమెంటు ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్టు యువజన కాంగ్రెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ తెలియజేశారు. అదేవిధంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న యువజన కాంగ్రెస్ శ్రేణులను కలుపుకొని ఢిల్లీ బయలుదేరుతున్నట్టు తెలియజేశారు అందుబాటులో ఉన్న ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ కార్యకర్త ఈ కార్యక్రమంలో భాగస్వామి అవ్వాల్సిందిగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో అంజనీ కుమార్, బాలగంగాధర్, ఆదర్శ్, హృదయ్ కిరణ్, బెల్లం సాయి తేజ, అంబటి ఈశ్వర్, చల్లగొండ్ల సాయి తేజ,ఖైసర్, యశ్వంత్, యడ్లపల్లి తరుణ్ మరియు యువజన కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థినికి లాప్టాప్ వితరణ

- **అందించిన చెరుకూరు వెంకటేశ్వరరావు(సి.వి.ఆర్)**



**మధిర ప్రజా జ్యోతి** మండల పరిధిలోని మాటూరు పేట గ్రామానికి చెందిన ముదిగొండ వెంకటనారాయణ, కుమార్తె ముదిగొండ జయశ్రీ ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం అభ్యసిస్తుండగా మడుపల్లి గ్రామ వాస్తవ్యులు,హైదరాబాదులో సివిఆర్ చిట్స్ అధినేత చెరుకూరు వెంకటేశ్వరరావు (సివిఆర్) వితరణతో డెల్ కంపెనీ లాప్టాప్ ను బహుకరించారు. గత కార్తీక మాసంలో మధిర మున్నూరు కాపు వన సమారాధన కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు దనిశెట్టి భాస్కర రావు అభ్యర్థన మేరకు రూ 36000 విలువచేసే లాప్టాప్ ను సివిఆర్ బహుకరించగా నీలం వెంకటేశ్వరరావు చేతుల మీదగా అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థిని కుటుంబ సభ్యులు, బంధువులు,శ్రేయోభిలాషులు సివిఆర్ చిట్స్ అధినేత సివిఆర్ ను అభినందిస్తూ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బూసా కోటేశ్వరరావు, శాఖమూడి రంగారావు, ధనిశెట్టి శ్రీనివాసరావు, ధని శెట్టి భాస్కరరావు, మిక్కినేని కృష్ణ, పసుపులేటి శ్రీనివాసరావు, గుర్రం సురేష్, శంకర శెట్టి సాయి, తోట నరసింహారావు, కొలగాని ప్రసాద్ పాల్గొన్నారు.

## కొత్తూరులో ప్రజా పాలన.... ప్రగతి ప్రణాళిక



**సత్తుపల్లి మార్చి14(ప్రజా జ్యోతి)**మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ సహాయ సహకారాలతో, పంచాయతీలో 6వ వార్డును పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అయినం పూడి శ్రీనివాసరావు,ఉప సర్పంచ్ గొర్లమారి రామ్మోహన్ రెడ్డి పాలకవర్గ సభ్యులతో, జెసిబి ద్వారా చెత్త,చెదారం లేకుండా పరిశుభ్రంగా తయారు చేశారు. ఈ సందర్భంగా పాలక వర్గ సభ్యులు మాట్లాడుతూ, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని,పరిశుభ్రత అందరి బాధ్యత కాబట్టి చెత్తను గ్రామాల్లో వేయకుండా,పంచాయతీ ట్రాక్టర్ వచ్చినప్పుడు మాత్రమే వేయాలని, ఎక్కడపడితే అక్కడ చెత్త వేస్తే జరిమానా విధిస్తామని ప్రజలకు వివరించారు. అభివృద్ధి దిశలో ముందుకు నడిపిస్తున్నామని, అందరూ సహకరించి,ఉత్తమ పంచాయతీగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ పద్మ,వార్డు కౌన్సిలర్ మేకా సతీష్ రెడ్డి, గ్రామస్తులు ఉన్నారు.

## యువత సమాజ మార్పులో కీలక పాత్ర పోషించాలి

- **పేరువంచ గ్రామ సర్పంచ్ కీసర నిర్మల మోహన్ రెడ్డి**



**కల్లూరు మార్చి 14 ప్రజా జ్యోతి**సత్తుపల్లి జాతీయ బీసీ కార్యాలయంలో యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు కోమటి తిరుమలరావు అధ్యక్షతన కల్లూరు మండల యువత తో సమావేశాన్ని నిర్వహించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని యువతని ఉద్దేశించి మాట్లాడారు. ముఖ్యంగా బీసీ యువత బీసీల అణిచివేత ను వ్యతిరేకిస్తూ బీసీ హక్కుల కై పోరాటాలు జరపాలని పిలుపునిచ్చారు. బీసీల రాజ్యాధికార ఉద్యమంలో యువత పాత్ర కీలకం కావాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం యువజన సంఘం కల్లూరు అధ్యక్షులుగా కొండపల్లి మురళీకృష్ణ కి జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, జిల్లా యువజన ఉపాధ్యక్షులు పరిమి భరత్ నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసి సంక్షేమ సంఘం సత్తుపల్లి నియోజకవర్గం అధ్యక్షులు దుస్సా వెంకటేశ్వర్లు, బీసీ సంఘ నాయకులు డాక్టర్ పెద్దిరాజు, యువజన విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరేశ్వరరావు, పేరువంచ గ్రామం నుండీ గ్రామ బీసీ ఉపాధ్యక్షులు కోట ఉపేంద్ర, షేక్ యూనిత్ పాషా, రాయల యల్లేశ్వరావు, మెంతుల యతీష్, పరిమి శ్రీకాంత్, షేక్ సైదులు, అనిల్, తో పాటుగా పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.